క్లుప్తంగా

మార్కెట్‌కు శ్రావణ శోభ


పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు

మల్కాపురం: శ్రావణ మాసం రెండో శుక్రవారం పురస్కరించుకుని మార్కెట్ కళకళలాడింది. శుక్రవారం పూజ కోసం అవసరమైన పూజా సామగ్రి కొనుగోలుకు మల్కాపురం, శ్రీహరిపురం మార్కెట్‌కు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. మరోవైపు పూజా సామగ్రి ధరలు ఆకాశాన్నంటడంతో కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. చామంతి పువ్వులు పావు కేజీ రూ.100, కొబ్బరి కాయ రూ.40 నుంచి రూ.50, అరటి పండ్లు డజన్ రూ.60 నుంచి రూ.70.. ఇలా పూజ సామగ్రి ధరలు పలికాయి. దీంతో తప్పని పరిస్థితిల్లో కొనాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

కదంబం..
లక్ష్మీపూజకు శుభపుష్పం


పుష్పాలు కొనుగోలు చేస్తున్న మహిళలు

విశాఖ విద్య: శ్రావణ మాసంలోని రెండో శుక్రవారం, వరలక్ష్మి వ్రతం కావడంతో మార్కెట్‌లో పూజా సామగ్రి కొనుగోళ్లతో సందడి నెలకొంది. పూలు, పండ్లుతో పాటు, మామిడి, అరటి దొప్పలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. లక్ష్మీదేవి పూజ వేళ 'కదంబం'పుష్పం సమర్పిస్తే అమ్మ కరుణా కటాక్షాలు సిద్ధిస్తాయనే ప్రగాఢ నమ్మకంతో వాటి కోసమని మహిళలు ఎంతో ఆసక్తి చూపారు. రాజమండ్రి ప్రాంతం నుంచి కదంబం పుష్పాలను తీసుకొచ్చిన కొంత మంది ఎన్‌ఏడీ ప్రాంతంలో విక్రయించారు. నాలుగు పుష్పాలు రూ.50 ధర పెట్టినా, కొద్దిసేపటికే వారు తీసుకొచ్చినవన్నీ అమ్ముడుపోయాయి.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

గోపాలపట్నం: బుచ్చిరాజుపాలెం సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. సుసర్ల కాలనీ, సీతారామరాజు నగర్, రెడ్డి వీధి, గాంధీనగర్, ఇందిరా ప్రియదర్శిని నగర్, బుచ్చిరాజుపాలెం ఎస్సీ కాలనీ, తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై నిరసన ర్యాలీ


ప్రకాష్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

సింధియా: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ గురువారం మల్కాపురంలోని ప్రకాష్‌నగర్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దళితరత్న మాటూరి చిన్నారావు అధ్యక్షతన నిరసన ర్యాలీ నిర్వహించారు. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ హర్షకుమార్ పిలుపు మేరకు ప్రకాష్‌నగర్ ఏడుగుళ్ల సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాష్‌నగర్, అంబేడ్కర్ కాలనీ, జనతాకాలనీ పురవీధుల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు నందికోళ్ల కృష్ణ, అప్పారావు, ఎస్.శ్రీధర్, ముద్దాడ శంకర్, దేవగాంధీ, భుజంగరావు, సువారి సురేష్, రావాడ అప్పారావు, హనుమంతరావు, మధుబాబు, మత్రి సాయి, గుడాల సంజీవి, గుడాల బాబూరావు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

త్యాగధనుల స్ఫూర్తి..
స్వాతంత్య్ర దీప్తి

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- వాడవాడలా మురిసిన త్రివర్ణ పతాకం

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలొడ్డిన త్యాగధనులను స్మరించుకుని ఘన నివాళులర్పించారు. వారి స్ఫూర్తిని కొనసాగించాలని ప్రతినబూనారు.


గుల్లలపాలెం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే గణబాబు


ఎన్‌ఎస్‌టీఎల్‌లో జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న డైరెక్టర్ అబ్రహం వరుగీస్


ఆర్‌టీఏ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న రవాణా శాఖ కమిషనర్ రాజారత్నం


గ్రీన్ బెల్ట్ పార్కులో జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్


సింహాచలం రైల్వే స్టేషన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ కేవీ రావు

గోపాలపట్నం: స్వాతంత్య్ర దినోత్సవాన్ని గురువారం నియోజకవర్గంలో ఘనంగా జరుపుకొన్నారు. జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశాఖ విమానాశ్రయంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ రాజారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐఎస్‌ఎఫ్ జవాన్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

- ఎన్‌ఎస్‌టీఎల్‌లో డైరెక్టర్ అబ్రహం వరుగీస్ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వర్క్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ హెచ్.ఎన్.దాస్, ఉద్యోగులు, రామ్‌నాథ్ సెకండరీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.
- మాధవధారలోని రవాణా శాఖ కార్యాలయంలో కమిషనర్ రాజారత్నం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీవోలు, ఎంవీఐలు, ఏఎంవీఐలు పాల్గొన్నారు.
- విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ నరవ కళాశాలలో జీఎస్‌టీ అండ్ కస్టమ్స్ కమిషనర్ ఈ.రవి కిరణ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ జి.సత్యనారాయణ, డైరెక్టర్ బి.భాస్కరరావు, ప్రిన్సిపాల్ జీ.వి.ప్రదీప్ పాల్గొన్నారు.
- సింహాచలం రైల్వే స్టేషన్‌లో చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ కె.వి.రావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఇన్‌చార్జి రమేష్, సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 89, 91, 92 వార్డుల్లో పలు చోట్ల ఎమ్మెల్యే గణబాబు జెండా ఆవిష్కరణ చేసి, వందన సమర్పణ చేశారు. 91వ వార్డులో విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామికవాడలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. 58వ వార్డులోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం వద్ద ఎమ్మెల్యే పి.గణబాబు, తదితరులు పాల్గొని జెండా ఎగర వేశారు. గుల్లలపాలెంలో కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు గులిగిందల కృష్ణ తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

- 59వ వార్డు లేబర్ జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు రేవల్ల సత్యనారాయణ పాల్గొని జెండా ఎగుర వేశారు. పాత చెక్ పోస్టు ఏరియా వద్ద జరిగిన కార్యక్రమంలో మువ్వల హనుబాబు, మువ్వల కృష్ణరావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.
- 60వ వార్డు కోరమాండల్ గేటు ఎదురుగా ఉన్న వాకర్స్ పార్కు వద్ద నైస్ హెల్త్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండ్రంగి జయరాజు ఆధ్వర్యంలో కార్పొరేటర్ పి.వి.సురేష్, కోరమాండల్ ఎంటర్‌ప్రైజెస్ డీజీఎం ఆర్.శ్రీనివాస్‌రావు పాల్గొని జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీష్‌తో పాటు పలు రంగాలలో సేవలను అందించిన ఉద్యోగులను సత్కరించారు. ములగాడ రైతుబజార్‌లో ఎస్టేట్ ఆఫీసర్ జైసింహ, రైతులు పాల్గొని జెండా వందనం చేవారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో అధ్యాపకులు జెండా ఎగర వేశారు. అనంతరం ఎస్ఎస్ఎస్ సీనియర్ ఆఫీసర్ భాగ్యలక్ష్మిని సత్కరించారు.

విశాఖ విద్య: మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో జరిగిన వేడుకల్లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. మర్రిపాలెం గ్రీన్ బెల్ట్ ఏరియాలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

- ఎన్‌ఏడీ మండల బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ దాడి పురుషోత్తం రమేష్ ఆధ్వర్యంలో నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు.
- 90వ వార్డు కాకానినగర్ కేటీబీ కళా క్షేత్రంలో ఈస్ట్రన్ నావెల్ కమాండ్ కేటీబీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు జెండాను ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల చిరంజీవి, సాలాపు మారయ్య, శ్రీనివాసరావు, రాజకుమార్, సన్యాసిరావు, రమణ, కొట్యాడ వెంకటరమణ పాల్గొన్నారు.
- ఎన్‌ఏడీ రామకృష్ణ విద్యాలయంలో ప్రిన్సిపాల్ జి.రవీంద్రుడు, విద్యా సంస్థల అధినేత కృష్ణారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
- మర్రిపాలెం రైతుబజార్‌లో వుడా కాలనీ అధ్యక్షుడు వాసుదేవరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబజారు ఎస్టేట్ అధికారి కొమ్మనాపల్లి వరహాలు, వినియోదారుల ఫోరం మెంబర్ సూర్యనారాయణ, బుజ్జి, కేబుల్ నాయుడు, రైతుబజారు సహాయకుడు ప్రతాప్ పాల్గొన్నారు.
- గోపాలపట్నం మండల భవిత కేంద్రంలో ఎంఈవో-2 దివాకర్ పాల్గొని పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం మోహన్‌రావు, భవిత కేంద్రం ఐఈఆర్పీ ధనలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం కె.కాలనీ ప్రాథమిక, ఆర్పీపేట ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎం ఆర్.శ్రీనివాసరావు జెండా ఎగుర వేశారు. 57వ వార్డు ఆశవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో, తుమ్మడపాలెం ఆటో సంఘం, సిద్ధార్థనగర్, సుభాష్‌నగర్ సచివాలయాల్లో కార్పొరేటర్ ముర్రు వాణి జెండా ఆవిష్కరణ చేశారు.

సింధియా: జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవలో వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకానిన ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, పార్టీ వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్, సూరాడ పెంటారావు, బోని ఈశ్వరరావు, త్రిమూర్తులు, శేఖర్ పాల్గొన్నారు.

- జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్, ఏఎస్సార్ కాలనీ, త్రినాథపురం, టీడీపీ కాలనీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు జెండా ఆవిష్కరణ చేశారు. గాంధీజీ, అల్లూరి, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజిలి ఘటించారు.
- జీవీఎంసీ 40వ వార్డు సింధియా న్యూకాలనీలో (గాంధీగ్రామం)ని పాఠశాల, ఏకేసీ కాలనీలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.
- షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జీవీఎంసీ 40వ వార్డు సింధియా న్యూ కాలనీలోనీ శ్రీగౌరీ పరమేశ్వర ఆలయం వద్ద ముఖ్యఅతిథి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పీలా శ్రీరామమూర్తి జాతీయ పతాకావిష్కకరణ చేశారు.


ఎయిర్‌పోర్టులో స్వాతంత్య్ర వేడుకల్లో మాట్లాడుతున్న డైరెక్టర్ రాజా రెడ్డి


నరవ ఇంజినీరింగ్ కాశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు


బుచ్చిరాజుపాలెంలో విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు


60వ వార్డులో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ పీవీ సురేష్


జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న 40వ వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు


63వ వార్డులో పతాకావిష్కరణ చేస్తున్న వైఎస్సార్‌టీయూసీ నాయకులు బద్రీనాథ్


62వ వార్డులో మహనీయుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న వార్డు కార్పొరేటర్ లక్ష్మణరావు


జెండా ఆవిష్కరణ చేస్తున్న షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ నాయకులు


నావెల్ కమాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనుబాబు


లేబర్ జంక్షన్ వద్ద విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న రేవళ్ల సత్యనారాయణ


భాగ్యలక్ష్మికి ఉత్తమ సేవా అవార్డు అందిస్తున్న అధికారులు


రైతుబజార్ వద్ద జెండా ఎగుర వేస్తున్న రైతులు, ఎస్టేట్ ఆఫీసర్


రామకృష్ణ స్కూల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న రమేష్


రైతుబజార్‌లో జెండా ఆవిష్కరిస్తున్న వాసుదేవరావు


భవిత స్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంఈవో-2 దివాకర్


ఆర్పీపేట ఉన్నత పాఠశాలలో చిన్నారులతో హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..

- వైఎస్సార్‌సీపీ నాయకుడు మళ్ల విజయప్రసాద్
- 59వ వార్డు నాయకులతో ఆత్మీయ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్

మల్కాపురం: ఎవరో ఒక్కరు పార్టీని వీడినంత మాత్రాన నష్టమేమీ లేదని, అధైర్య పడొద్దని, అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకుడు మళ్ల విజయప్రసాద్ 59వ వార్డు నాయకులకు భరోసా ఇచ్చారు. 59వ వార్డు కార్యకర్తలు, నాయకులతో ఆయన గురువారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 60వ వార్డు శ్రీహరిపురంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో పార్టీ 59వ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మళ్ల ముఖ్యఅతిథిగా మాట్లాడారు. 59వ వార్డులో పార్టీ బలం ఏమి తగ్గలేదని, వైఎస్సార్‌సీపీ నుంచి పోటీ చేసి కార్పొరేటర్‌గా గెలిచిన పుర్రె పూర్ణశ్రీ పార్టీని వీడడం సరికాదన్నారు. నాడు వైఎస్సార్‌సీపీ టికెట్ ఇచ్చి కార్పొరేటర్‌ను చేయకపోతే నేడు వారి పరిస్థితి ఏమిటీ అని ప్రశ్నించారు. ఇకపై తాను పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటానని స్పష్టం చేశారు. పార్టీని నమ్ముకుని నడిచే ప్రతి కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని చెప్పారు. ఏ పార్టీకి అయినా గెలుపోటములు సహజమని, మళ్లీ రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలోకి తప్పక వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కార్పొరేటర్లు పి.వి.సురేష్, గుండపు నాగేశ్వరరావు, బల్లా లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, నాయకులు దాడి సత్యనారాయణ(డిపో), దొడ్డి కిరణ్, ప్రసాద్‌రెడ్డి, దొడ్డి సతీష్ పాల్గొన్నారు. అనంతరం మళ్లను నాయకులు ఘనంగా సత్కరించారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు


అవార్డు అందుకుంటున్న శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు


గోవిందమ్మను అభినందిస్తున్న మంత్రి సత్యప్రసాద్

గోపాలపట్నం: గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న పలువురికి ప్రభుత్వం తరపున మంత్రి అనగాని సత్యప్రసాద్ పురస్కారాలు ప్రదానం చేశారు. గోపాలపట్నం నేర విభాగంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గోవిందమ్మ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. జీవీఎంసీ 92వ వార్డు అవుట్ సోర్సింగ్ సూపర్‌వైజర్ దమ్ము శ్రీనివాసరావు ప్రశంసా పత్రం స్వీకరించారు. వారిని పలువురు అభినందించారు.

మమత సేవలకు ప్రశంసలు


మమతకు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న కమిషనర్

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం రాత్రి బస కేంద్రం మేనేజర్ ఎల్లేటి మమత సేవలను గుర్తించి నగర పాలక సంస్థ కమిషనర్ సంపత్ కుమార్ గురువారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ పరిధిలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని ప్రోత్సహించే క్రమంలో మమతను ఎంపిక చేసి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మమతకు పలువురు అభినందనలు తెలిపారు.

డిజైర్ సొసైటీకి రూ.60 వేల ఆర్థిక సాయం

గాజువాక: స్థానిక డిజైర్ సొసైటీలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు శ్వాస ఫౌండేషన్ అధినేత త్రివేణి రూ.60 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును డిజైర్ సొసైటీ మేనేజర్ లక్ష్మణ్‌కు బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.